జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 01 | ఆగస్టు | 2025 | పేజీలు: 11

## పరిగి నియోజకవర్గంలో ప్రారంభమైన... మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర



2




## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి
# పెద్దపీట

**రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 7 శాతం నిధులు కేటాయింపు**

**మైలార్దేవుపల్లిలో సిఎస్ఎం ఫౌండేషన్, టిఎస్ఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి అభినందన సభ**

**పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్, జూలై 31 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేసిందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లిలో సిఎస్ఎం ఫౌండేషన్, టిఎస్ఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ విద్యార్థి అభినందన సభకు ముఖ్య అతిథులుగా హాజరై తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే ..మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో
# వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, జులై31(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు హౌసింగ్ అధికారులతో వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీ ల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన పనులు పురోగతి లో ఉండాలని ..మిగతా 2లో



## రోస్టర్ పాయింట్ విధానాన్ని
# వెంటనే సవరించాలి

**గ్రూప్ త్రీలో ఉన్న 26 మాల కులాలకు రెండు రోస్టర్ ప్యాంట్లు కేటాయించాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. మల్లు భట్టి విక్రమార్కను కలిసిన మాల సంఘాల జేపీసీ చైర్మన్ బేర బాలకిషన్**

**మహేశ్వరం ,జులై 31,(ప్రజా జ్యోతి):** గత ఏప్రిల్ నెల 14వ తేదీన జారీ చేసిన ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ద్వారా ఎస్సీలలో గ్రూప్ త్రీగా విభజించి మాల సామాజిక వర్గాని కి కేవలం 5 శాతం రిజర్వేషన్ కల్పించి రోస్టర్ 22 కేటాయించి మాల సామాజిక వర్గానికి మాల విద్యార్థులకు పూర్తి అన్యాయం చేసే విధంగా ఉందని రోస్టర్ పాయింట్ విధానాన్ని వెంటనే సవరించాలని గ్రూప్ త్రీ లో ఉన్న 26 మాల కులాలకు. రెండు రోస్టర్ ప్యాంట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ..మిగతా 2లో

## మీనాక్షి నటరాజన్‌కు
# ఘన స్వాగతం

**చిలుకూరు బాలాజీని దర్శించుకున్న మీనాక్షి నటరాజన్, మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**ఇన్చార్జి నటరాజన్ కు హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద స్వాగతం పలికిన ఎమ్మెల్యే యాదయ్య**

**భారీ గజమాలతో చేవెళ్లలో స్వాగతం పలికిన ఇన్చార్జి భీమ్ భరత్**

11



## ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగం పెంచండి




**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం ప్రభుత్వ ఉద్దేశమని , జీవితంలో సొంత ఇల్లు ఉంటే సమాజంలో వారికీ ఒక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.. జిల్లా లో ఇప్పటివరకు 11,785 మంజూరు అయ్యాయని, 5,778 గ్రౌండింగ్ అయ్యాయని ,882 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు. గతం లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఇండ్లు మంజూరు అయిన వారికీ బిల్లు తీసుకున్న లబ్దిదారులకు రెండవ సారి అవకాశము లేదని అన్నారు. స్లాబు లేవల్ వరకు జరుగుతున్న పనులు త్వరగా పనులు పూర్తి చేయాలి.ఇప్పటివరకు అయినంత వరకు బిల్లులు జమ అయ్యా యని .వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులలో వేగం పెంచాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. ఇందిరమ్మ నిర్మా ణ పనులు త్వరగా జరిగేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులను కోరారు.

అనంతరము పి డి హౌసింగ్ అధికారి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయము తో ఎన్ని సమస్యలు ఉన్న హౌసింగ్ స్కీం ప్రోగ్రాం ను ముందుకు తీసుకు వెళ్లడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతోషాన్ని ఇ స్తుందని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. వారికీ శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,పి డి హౌసింగ్ కృష్ణయ్య, ముఖ్రం బాబా, డి ఇ సయ్యద్ సాజిద్ , తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ పాయింట్ విధానాన్ని వెంటనే సవరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి బట్టి గారికి వివరించారు.ఎస్సి గ్రూప్ త్రీ లో ఉన్న 26 కులాలకు వెంటనే న్యాయం చేయాలని వారు వినతి పత్రం ద్వారా బట్టి విక్రమార్క కి తమ వాదనలను వినిపించారు. బట్టి విక్రమార్క ని కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ) తెలంగాణ మాల విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు, జేఏసీ వైస్ చైర్మన్ చేపూరి నరసింహ,చేపూరి ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట

**మొదటి పేజీ తరువాయి...**

ప్రకాష్ గౌడ్ ఉత్తమ విద్యార్థులను సన్మానించి ట్రోఫీని అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యారంగానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 7 శాతం నిధులు విద్య కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఆధునికరించడం జరిగిందన్నారు. యంగ్ ఇండియా స్కూళ్లు ఏర్పాటుచేసి ప్రైవేటు విద్యాసంస్థల దీటుగా విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలో 200% కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. క్రీడా రంగానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డేస్ కాలర్ ఒక్క విద్యార్థి పై ప్రభుత్వం ఏడాదికి 18,000 ఖర్చుపెడుతుందన్నారు. గురుకుల పాఠశాలలో అయితే ఒక విద్యార్థిపై లక్ష






రూపాయల వరకు ఖర్చుపెట్టి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఉద్యోగం అంటే కేవలం ఐటి ఉద్యోగమే కాదని, డాక్టర్, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఎన్ని ఉద్యోగాలు ఉంటాయన్నారు. చెడు అలవాట్లు సరదాగా మొదలవుతాయని, చెడు అలవాట్లకు బానిసై బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రైతు రాష్ట్రం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఎంఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్, టిఎస్ఎస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, వివిధ కళాశాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో ప్రారంభమైన...

# మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర

**పరిగి, జూలై 31 (ప్రజాజ్యోతి) :** పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ జనహిత పాదయాత్ర ను గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభించారు. పరిగి మండలంలోని రంగాపూర్ గ్రామంలో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర కు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ తో మీనాక్షి నటరాజన్ కు స్వాగతం పలికారు. అక్కడి నుండి కొనసాగిన పాదయాత్ర పరిగి పట్టణం చేరుకొని ప్రధాన కూడలిలో రోడ్ షో లో ప్రజలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ ప్రసంగించారు. పాదయాత్రకు ఐదుగురు కోఆర్డినేటర్లుగా నియమించారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డా.కేతూరి వెంకటేశ్, జూలూరు ధనలక్ష్మిడా.పులి అనిల్ కుమార్ మీనాక్షి నటరాజన్ పాదయాత్రకు సంబంధించి పాదయాత్రను పర్యవేక్షించనున్నారు.

అదేవిధంగా జూన్ 31న పరిగిలో ప్రారంభించి



ఆగస్టు 6న వర్ధనపేటలో తొలివిడత పాదయాత్ర ముగిస్తుందని పరిగి కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులు అయిన మీనాక్షి నటరాజన్ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్రంలో పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు.

**రూట్ మ్యాప్ ప్రకారం**

ఆరు నియోజకవర్గాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తొలుత పరిగి సెగ్మెంట్ నుంచి పాదయాత్ర ప్రారంభించారని, తొలి దఫాలో పరిగి, అందోల్, ఆర్మూర్, ఖానాపూర్, చొప్పదండి, వర్ధన్నపేట సెగ్మెంట్లలో పర్యటిస్తారు. ప్రతి ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు రాత్రి బస చేయాలని ఆమె భావిస్తున్నారని తెలిసింది. ఇలా రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలను కవర్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా పాదయాత్ర సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమై 10 కిలోమీటర్ల వరకు పాదయాత్ర కొనసాగనుంది. రాత్రికి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలతో పల్లె నిద్ర చేయనున్నారు. ఆ మరుసటి రోజు తెల్లవారు జామున లేచి గ్రామంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిసింది.

ఈ పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**4వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**







**రాజేంద్రనగర్, జులై 31 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 4వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ మధుసూదన్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఏఈ వేణుగోపాల్ రెడ్డి,**



**ధారూర్ జులై 31(ప్రజా జ్యోతి)** నేడు మండల పరిధిలోని నాగసముందర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడుతుందని ధారూర్ విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి,గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు...నాగసముందర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతులలో భాగంగా ఉదయం 10,గంటల నుండి మధ్యాహ్నం 3, గంటల వరకు నాగసముందర్, అల్లాపూర్, రుద్రారం,గట్టేపల్లి,తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి

**డీసీఎంఎస్ రంగారెడ్డి జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకట్ రమణారెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి,జులై31(ప్రజా జ్యోతి):** పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహాజమని ఉద్యోగ జీవితంలో చేసిన మంచి పనులు ఎప్పటికీ గుర్తుంటాయని డీసీఎంఎస్ రంగారెడ్డి జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకట్ రమణారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ చొప్పరి ఎల్లయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎల్లయ్య లక్ష్మి దంపతులను తోటి సిబ్బందితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్లయ్య మృదు స్వభావిగా ఉంటూ తోటి ఉద్యోగుల పట్ల ఎంతో స్నేహంగా ఉండేవారని గుర్తుచేశారు.ఎల్లయ్య కార్యాలయంలో చిన్న ఉద్యోగి, పెద్ద ఉద్యోగి అనే తారతమ్యాలు లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ సహాచరులతో పనులు చేయించే వారిని గుర్తు చేశారు.. తాండూరు డీసీఎంఎస్ లో పనిచేసే సమయంలో రైతుల వద్ద కొనుగొలు విషయంలో కలెక్టర్ ప్రశంసలు అందుకున్న వ్యక్తి ఎల్లయ్య గుర్తు చేశారు. ఉద్యోగంలో మంచిపేరు తెచ్చుకున్న మాదిరిగానే తన శేష జీవితాన్ని కూడా సుఖసంతోషాలతో గడపాలని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొట్టిముక్కల శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు నర్సింహారెడ్డి, నర్సింహులు, అరవింద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆర్.ఆంజనేయులు, సురేందర్, నాయకులు ఆర్.శ్రీనివాస్, మల్లేశం, పాండు, విఠలయ్య అనంతయ్య, పర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 2న చలో కొడంగల్.

**ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి, స్వామిదాస్,**



**ధారూర్ జులై 31(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోనిరుద్రారం నాగసముందర్ గ్రామాలలో వృద్ధుల వితంతువుల ఒంటరి మహిళలతో సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ధారూర్ మండలం ఇంచార్జి బి,స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ. ఆగస్ట్ 2న కొడంగల్ నియోజకవర్గం కేంద్రంలో మురారి ఫంక్షన్ హాల్ లో జరగబోయే వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 పెరగాలని వృద్ధులు వితంతుల ఒంటరి మహిళల పెన్షన్ 2000 నుంచి 4000 పెరగాలని ధారూర్ మండల ఇన్చార్జి స్వామిదాస్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఆగస్టు 2 తారీఖున కొడంగల్ నియోజకవర్గం లోని మురారి ఫంక్షన్ హాల్ లో జరుగు సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు. మండలంలోని గ్రామాలలో ఉన్న వికలాంగులు,వృద్ధులు వితంతువులు,ఒంటరి మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమనికి తరలిరావాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు,వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి బీసీ బిల్లు సాధిస్తాం

**బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయండి**

**యునైటెడ్ పూలె ఫ్రంట్ కో కన్వీనర్ కొల శ్రీనివాస్**




**వికారాబాద్ ప్రతినిధి, జులై31(ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు,నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలె ఫ్రంట్ కో కన్వీనర్ కొల శ్రీనివాస్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ,మీడియా సమావేశం తెలంగాణ జాగృతి వికారాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో యూపిఎఫ్ కో కన్వీనర్ కవిత, సురేందర్ పాల్గొని వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చిన కానీ అమలు చేయడంలో విఫలం అయిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో పెట్టి పార్లమెంట్ బిల్లు పాస్ చేయాలని కోరారు. రాష్ట్రపతికి పంపిన బిల్లు అమలుపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేస్తూ కల్వకుంట్ల కవితక్క ఈ నెల 4,5,6 తేదీల్లో హైదరాబాద్ లో చేపడుతున్న 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం

**ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తుంది, ఇచ్చిన మాట తప్పదు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జులై 30 (ప్రజా జ్యోతి) :** ఈ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని, ప్రతి పథకాన్ని అమలు చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురు వారం ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ బొమ్మ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనహిత పాద యాత్ర కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం రంగాపూర్ గ్రామం నుండి శ్రీకారం చుట్టారు. ఈ పాదయాత్రలో పాల్గొని సత్యం శ్రీరంగం మాట్లా డుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ందుకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సన్నదం చేయడానికి, కాంగ్రెస్ కేడర్లో ఉత్సాహంతో పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఉందని దానిని పరిష్కారించేందుకు శ్రమదానం ఉపయోగపడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంస్థ చైర్మన్లు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సప్పిడి భాస్కర్, రఘుపతి రెడ్డి, కుమార్ యాదవ్, కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ జులై 31 ప్రజా జ్యోతి** పరిగి మండలం రాగాపూర్ గేటు నుండి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజల వద్దకు జనహిత పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఇతర ప్రజాప్రతినితో కలిసి జనహిత పాదయాత్రలో పాల్గొన్న నవాంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



**ఎల్బీనగర్ జులై 31 ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు ట్రూ వాల్యూ డివైడర్ వద్ద చెట్ల మొక్కలను జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు ప్రతి ఒక్కరూ నాటాలని అని అన్నారు

ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు ట్రూ వాల్యూ మేనేజర్ సంతోష్ తదితరులు ఉన్నారు

## హైదరాబాద్ లో ఆటోడ్రైవర్ పట్ల మానవత్వం చాటుకున్న కుల్కచర్ల వాసి వడ్డే శివప్రకాష్



**కుల్కచర్ల మండలం జులై 31 (ప్రజా జ్యోతి)** గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ లో ఆటో డ్రైవర్ గా బతుకుదెరువు కోసం డ్రైవింగ్ చేస్తూ సాటి ఆటో డ్రైవర్ల పట్ల మానవత్వం చూపిస్తున్న కులక్చర్ల వాసి వడ్డే శివ ప్రకాష్ హైదరాబాద్‌లో విషాదం ఆటో డ్రైవర్ మృతి, సహచరుల మానవత్వంతో నగరంలోని మైండ్ స్పేస్ వద్ద ఈ నెల 26న ఒక ఆటో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డ్రైవర్ ఆటోలోనే విగతజీవిగా కనిపించాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఆటో డ్రైవర్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**మానవత్వం చాటుకున్న సహచరులు:**

ఈ సంఘటనను తెలుసుకున్న వడ్డే శివప్రకాష్,వెంకట్ డ్రైవర్లు వెంటనే స్పందించారు. తమ మేలుకో ఆటో డ్రైవర్ అన్న టీమ్‌లోని సభ్యులతో చర్చించి, ప్రతి ఒక్కరి నుండి కొంత డబ్బు సేకరించి, ని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు.

**కుటుంబానికి అండగా:**

మృతునికి ఇద్దరు కూతుర్లు ఉండటంతో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, 22,350 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, ఆ డబ్బును వారిద్దరి పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేయాలని సూచించారు.ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అయితే, తోటి ఆటో డ్రైవర్లు చూపిన మానవత్వం అందరినీ కదిలించింది హాజరైన వారు వడ్డే శివప్రకాష్, వెంకట్ డ్రైవర్ ఆర్ యాదగిరి, వెంకటేష్,జైపాల్, నరసింహ, ఇతరులు హాజరయ్యారు.

## పార్ధి భక్తిలో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, జులై 31 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్ధీ బస్తి లో (పిట్టల బస్తి లో) జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణ, జలమండలి సానిటరీ సూపర్వైజర్ సాయి, స్వామి తో కలిసి పిట్టల బస్తీలో స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా కార్పొరేటర్ దృష్టికి వచ్చిన సమస్యలు ఒక వీధిలో కొంత భాగం డ్రైనేజీ వేయాలని, అనంతరం రోడ్డు వేయాలని, స్థానికులు కోరారు. రోడ్డు కొరకు నిధులు మంజూరు చేసి గుత్తేదారు కూడా పనులు చేయడానికి రెడీగా ఉన్నాడని త్వరలో జలమండలి పై అధికారులతో మాట్లాడి భూగర్భ డ్రైనేజీ నూతన లైన్ వేసి అనంతరం రోడ్డు కూడా వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పిట్టల బస్తీ యువత కోసం ఏర్పాటుచేసిన జిమ్ ను పరిశీలించి వారికి కొద్దిపాటి వ్యాయామ పరికరాలు కావాలని కోరడంతో అవి కూడా త్వరలో ఏర్పాటుచేసి జిమ్ ను ప్రారంభిస్తామని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బబ్లు, జయమ్మ, గణేష్, రాజేశ్వర్, సురేందర్ పాల్గొన్నారు.

## ట్రేక్ పార్కులో

# బోనులో చిక్కిన చిరుత

**ఆపరేషన్ చిరుత విజయవంతం**

**ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన చిరుత**

**చిరుత జూ పార్కు తరలించిన ఫారెస్ట్ అధికారులు**







**రాజేంద్రనగర్, జూలై 31 (ప్రజా జ్యోతి)** గత 15 రోజులుగా భయంతోలను సృష్టిస్తున్న చిరుత పులి ఎట్టకేలకు ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కింది.రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరే వులలో వ్యాస్ నగర్ (గ్రేహౌండ్స్ లో 15 రోజుల క్రితం చిరుత పులి కనిపించిన విషయం అందరికీ తెలిసిందే మూడు రోజుల క్రితం అదే చరిత గోల్కొ ఒడ సమీపంలో రోడ్డు దాటుతూ సీసీ కెమెరాలు దృశ్యాలు నవోదయ అయితే గత కొంతకాలంగా మృగవాని పార్క్ గ్రేహౌండ్స్ ప్రాంతాల్లో చిరుత పులి సంచరించింది.రంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా చిరుత పులి సంచరిస్తున్నట్టు సమాచారం వచ్చిందని దాని కొరకు ట్రాప్ కెమెరాలు, బోన్లు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మృగవాని పార్కు, గ్రేహౌండ్స్ ప్రాంతంలో చిరుత పులి కొరకు 14 ట్రాప్ కెమెరాలు మూడు బోన్లు ఏర్పాటు చేశామన్నారు. ఆ కెమెరాలు చిరుత పులి సంచరిస్తున్నట్లు దృశ్యాలు రికార్డ్ అయ్యాయి అన్నారు. గత కొన్ని రోజుల క్రితం వరకు మళ్లీ చిరుత పులి సంచరిస్తున్నట్లు రికార్డు కాలేదన్నారు. అనంతరం నాలుగు రోజుల క్రితం పార్కులో చిరుత పులి సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో ట్రాప్ కెమెరాలు బోన్ ఏర్పాటు చేశామన్నారు. ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన బోనులో గురువారం తెల్లవారుజామున చిరుత పులి బోనులో చిక్కింది అన్నారు. వెంటనే ఆశ్రిత పులిని జూ పార్కు తరలించి అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆరోగ్యంగా ఉందంటేనే నల్లమల ఫారెస్ట్ ప్రాంతంలో వదిలి వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకన్న చిలుకూరు ఫారెస్ట్ ఆఫీసర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికురాలికి ఇంటి స్థలం విరాళంగా ఇచ్చిన చింపుల



**చేవెళ్ల జూలై 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డు లో కార్మికురాలుగా పనిచేస్తున్న తూర్పాటి అండాలకు 60 గజాల స్థలాన్ని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ విరాళంగా ఇచ్చారు. కార్మికురాలు అండాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో స్థలం లేకపోవడంతో ఆమెకు ఇంటి స్థలాన్ని ఉచితంగా ఇచ్చేందుకు చింపుల సత్యనారాయణ ముందుకు వచ్చారు. గురువారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసి మున్సిపల్ కమిషనర్ వెంకటేశం సమక్షంలో కార్మికురాలు అండాలుకు పట్టా కాగితాలు అందజేశారు. ఇంటి స్థలాన్ని విరాళంగా అందజేసిన చింపుల సత్యనారాయణ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవుని ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**తిరుమలగిరి జులై 31(ప్రజాజ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలో మంజూరైన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం పరిశీ లించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ శుక్రవారం ఉదయం 10గంటలకు బాలంరాయిలోని లీ ప్యాలెస్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజర వుతారని ఆయన పేర్కొన్నారు.ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని,ప్రజలకు ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు కలుగకుండా సంబంధిత అధికారులు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపా ధ్యక్షులు జంపన్న ప్రతాప్,నాయకులు ముప్పిడి మధుకర్,చిర్ర సంతోష్ యాదవ్ తదితరులు ఉన్నారు.







**అభివృద్ధికి మలుపు**

**రావిర్యాల చెరువు కట్ట వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న**

**తుక్కుగూడ మున్సిపల్ కమీషనర్ వాణి రెడ్డి**

**మహేశ్వరం, జులై 31,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమం లో భాగంగా 59వ రోజు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలోని రావిర్యాల్ తడిచెత్త, పొడిచెత్త వేరు చేయుట అవగాహన కార్యక్రమంలో

తుక్కుగూడ మున్సిపల్ కమీషనర్ వాణి రెడ్డి పాల్గొన్నారు. తడిచెత్త పొడిచెత్త వేరు వేరు వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందజేయాలని తెలిపారు.అమృత్ 2.0 స్కీం లో భాగంగా వన మహోత్సవం కార్యక్రమం రావిర్యాల చెరువు కట్ట వద్ద కమీషనర్ వాణి ఆద్వర్యం లో పెద్ద ఎత్తున నిర్వాహించండం జరిగింది. ఈ సందర్భంగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వాణి యాదయ్య మేనేజర్ సౌమిక్ కుమార్,గుణాకర్, మల్లేష్, స్ఫూర్తి వార్డు అధికారులు , మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు , బిల్ కలెక్టర్స్ , సానిటేషన్ సిబ్బంది పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బోయినపల్లి హస్మత్ పేటలో కార్పొరేటర్ పాదయాత్ర.



**తిరుమలగిరి జులై 31(ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి119వ డివిజన్ లో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంబందిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గురువారం పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బస్తీ వాసులు హస్మత్ పెట్ ఎస్సీ బస్తీలో వర్షం వచ్చిందంటే చాలు చిన్న నాలా కావడంతో డ్రైనేజీ నీళ్లు బయటికి వెళ్లడం ఇబ్బందిగా మారిందని స్థానిక ప్రజలు కార్పొరేటర్ కు తెలిపారు.ఆ ప్రాంతంలో వెంటనే బాక్స్ నాలా నిర్మించాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు అదేవిధంగా నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.అంతేకాకుండారోడ్ సైడ్ మట్టి కుప్పలు ఎత్తివేయాలని ,అదేవిదంగాడ్రైనేజ్ క్లీన్ చేసి ఫిల్ట్ ఎత్తాలని ప్రకాష్,జవాన్ రాజు లను కార్పొరేటర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ గోవర్ధన్ గౌడ్, ఎఈ ఆశ,వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్,సీనియర్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు,శ్రీనివాసరెడ్డి,బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ప్రారంభమైన కాంగ్రెస్ పాదయాత్రలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం, జులై 31,(ప్రజా జ్యోతి)** పరిగిలో ప్రారంభమైన కాంగ్రెస్ పాదయాత్ర లో మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కదిలిన కాంగ్రెస్ సైన్యం కదం తొక్కిందని మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ తలపెట్టిన పాదయాత్ర 8 కి మీ పూర్తి చేసుకుందని కెఎల్ఆర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి కేఎల్ఆర్ ఆసాంతం పాదయాత్ర చేశారు. నడకలో అలిసిపోతున్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు కిచ్చెన్న నవయువకుడిలా పరుగులు తీశారు. దీంతో మహేశ్వరం నియోజకవర్గం హస్తం నేతలు జై కె ఎల్ ఆర్ అంటూ నినాదాలు చేసి మరింత ఊపు తెచ్చారు.

## ఘనంగా సెవెన్ హిల్స్ బేకరీ ప్రారంభోత్సవం

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజాజ్యోతి జులై 31ఎల్బీనగర్ ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ లో నూతన సెవెన్ హిల్స్ బేకరీ ప్రారంభించిన బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఈ కార్యక్రమంలో బేకరీ యజమాని రామకృష్ణ, బి.యన్ రెడ్డి నగర్ పోచమ్మ దేవి ఆలయం చైర్మన్ ప్రదీప్ రెడ్డి, శ్రీపురం కాలనీ ఫేస్ టు అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సికిందర్ రెడ్డి మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు




**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 31 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు చదువుతోపాటుగా సమాజంలో చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శ్రీ చైతన్య పాఠశాల సాయి నగర్ బ్రాంచ్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అంజనీ దేవి ఆధ్వర్యంలో హయత్ నగర్ పోలీసులతో సైబర్ నేరాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరసింహం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బులు సంపాదిం చాలనే దురుద్దేశంతో కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి వారి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో వీడియో గేమ్స్ ఆడుతున్నప్పుడు తెలియని నెంబర్ల నుండి మెసేజ్లు పంపించి ఓటిపి షేర్ చేయమని అడుగుతారని పొరపాటున అందుకు స్పందించి ఓటిపి షేర్ చేస్తే మీ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన సంపాదన మొత్తం క్రైమ్ నేరస్తుల చేతుల్లోకి వెళుతుందని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని సూచించారు. అనుకోని ప్రమాదం బారిన పడితే తల్లిదండ్రులకు జీవితాంతం పుత్రశోకం మిగులుతుందన్నారు. మీకు తెలిసిన ఇరుగుపొరుగు వారు లేదా స్నేహితులు బంధువులు సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. మీ ముందట ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగిన, ఎక్కడైనా ఇరువురు వ్యక్తులు లేదా ఇరువర్గాలు గొడవలకు దిగితే 100 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినిలు మొబైల్ ఫోన్లో ఉండే ఇన్స్టాగ్రామ్ విషయంలో అతి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇన్స్టాగ్రామ్ ద్వారా బాలికలను తమ మాటల ద్వారా నమ్మించి బ్లాక్ మెయిల్ కు పాల్పడి ఆర్థికంగా వారికి నష్టం చేకూర్చి వారి కుటుంబాల ప్రతిష్టను దెబ్బతీసే ఆస్కారం ఉందన్నారు. సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండడం మంచిదన్నారు. అనంతరం సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు అంజలీదేవి మాట్లాడుతూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు అందించిన విలువైన సలహాలు సూచనలను పాటించడమే కాకుండా ఇంటికి వెళ్లి మీ చుట్టుపక్కల వాళ్లకు తల్లిదండ్రులకు వివరించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి విలువైన సలహాలు సూచనలు అందించిన పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్, ఆర్.ఐ.వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి, సి బ్యాచ్ ఇన్చార్జి సోమయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్‌ని శాలువాతో సన్మానించిన బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి

### తులసి ముఖేష్ ముదిరాజ్



**మహేశ్వరం, జులై 31,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ క్లస్టర్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ గార్ల ఆధ్వ ర్యంలో మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాటా డుతూ మీర్పేట్ కార్పొరేషన్ లో రాజకీ యాలకతీతంగా అందరినీ సమానత్వంతో చూడాలని శాంతి భద్రతలను కాపాడాలని అట్టి విషయంలో మా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు, ధ్యాసని తిరుపతిరెడ్డి ఇంద్రావతి రవి నాయక్, , సిద్దాల శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, ఏ బీమ్ రాజ్, నీలా రవి నాయక్, గౌరీ శంకర్, చేవ్వ శ్రావణ్, స్థూల ప్రభాకర్, లత శ్రీ, రజిని, అమర్నాథ్ రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, మల్లేశం,బీజేవైఎం జిల్లా నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, తుమ్మల రమేష్. మన్నెం రవీందర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి. కాశీరాం యాదవ్ జగన్ ముదిరాజ్ మల్లికార్జున్, గోలి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ ప్రభాకర్ చారి భాస్కర్ రెడ్డి, కోట్ల గోపాల్ ఆకుల రాజు, కార్తీక్ సాగర్ మనీష్ ముదిరాజ్, సుభాష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి.. బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సమస్యలపై పరిశీలన



## జిహెచ్ఎంసిడిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి జూలై 31 ప్రతినిధి మన్సూరాబాద్ డివిజన్‌లోని సిందూర్ ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హై రేంజ్ అపార్ట్మెంట్స్ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పై స్థానికులు పలుమార్లు విజ్ఞప్తులు చేసిన విషయాలను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి ఉదయం 5 గంటలకు ప్రజలతో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ, ప్రత్యక్షంగా రోడ్లు, డ్రైయినేజీ, పారిశుద్ధ్యం, నీటి నిలిచిపోవడం, కిరాయి ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తదితర అంశాలను పరిశీలించి వెంటనే స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి యంత్రాల సహాయంతో,జిహెచ్ఎంసి సిబ్బందితో సమస్యలను పరిష్కారానికి కృషి చేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల చరిత్రలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్ ట్యాక్స్ లు కడుతున్న ప్రజల వద్దకే వెళ్లి సమస్యల పరిష్కారం కోసం, కావాల్సిన అభివృద్ధి పనులను స్వయంగా అడిగి అధికార యంత్రాంగాన్ని మానిటరింగ్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు ప్రతి సమస్యపై తక్షణ స్పందన, సంబంధిత అధికారులతో ఆన్-స్పాట్ చర్చలు, కార్యాచరణను ప్రారంభించేందుకు క్లియర్ డైరెక్షన్లు ఇవ్వడం జరిగినది. విజయవాడ నేషనల్ హైవే రోడ్డు మార్గంలో ఎల్బీనగర్ చౌరస్తా నుండి ఎల్ పి టి మార్కెట్ వరకు సబ్ రోడ్ అభివృద్ధి పనులకు 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని త్వరలో పనులు కూడా ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ చర్యలు ప్రజల్లో ఆశాభావం కలిగించగా, కొప్పుల నర్సింహ్మా రెడ్డి నాయకత్వంలోని కార్యాచరణ ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పిందని సిందూర్ ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ హై రేంజ్ అపార్ట్మెంట్స్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ, సిందూర్ ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ హై రేంజ్ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు అనంతరాములు, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయసారథి, భాస్కర్ రెడ్డి, పరమేశ్వర్, శ్రీధర్ రెడ్డి, జిహెచ్ఎంసి పలు శాఖల అధికారులు, సిబ్బంది మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

## మొయినాబాద్ మండల్ కాంగ్రెస్ నాయకులు

మొయినాబాద్ జూలై 31(ప్రజా జ్యోతి) జనహిత పాదయాత్రలో బాగంగా వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గా కేంద్రానికి వెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు గురువారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం





లభించింది. అనంతరం వారు చిలుకూరు బాలాజీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు, అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు,లతో రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం పరిగి కి ప్రయాణమయ్యారు. ఈ సంధర్భంగా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దవెత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, షాబాద్ దర్శన్, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, బైకని కుమార్ యాదవ్, అశోక్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# భూగర్బ డ్రైనేజీ పనులు ప్రారంభం



తిరుమలగిరి జులై 31(ప్రజాజ్యోతి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 4వ వార్డు కృష్ణపురి కాలనీలో 17లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలువురు ఆమెతో మాట్లాడుతు తమ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించిన బోర్డు సభ్యురాలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా కాలనీలో నెలకొన్న సమస్యలను ఆమే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాలనీ వాసులు తెలిపిన సమస్యలలో తాగునీటి పైప్ లైన్ సమస్య ఎంతో ముఖ్యమైందని,వెంటనే బోర్డు సమావేశంలో చర్చించి వేగవంతంగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు సచిన్,బిజెపి సీనియర్ నాయకులు విజయానంద్,టోపీ శంకర్,రాజ్ మల్లేష్,కాలనీ ప్రెసిడెంట్ సతీష్,రాజేందర్,భూషణ్,రేఖ భూషణ్,మంజులత ,కర్రేష్ఠ, రమణ,నరేందర్,పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ.



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 31(ప్రజాజ్యోతి) ఓల్డ్ బోయినపల్లి119వ డివిజన్ లోని జిహెచ్ఎంసి హెల్త్,శానిటేషన్,పారిశుద్య కార్మికులకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గురువారం రక్షణ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిరోజు కాలనీలలో పారిశుద్ధ పనులు చేపడుతు కాలనీలను సుందరంగా ఉంచుతు ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న జిహెచ్ఎంసి కార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు. అలాంటి కార్మికులను అన్ని రకాలుగా రక్షించుకోవడానికే ఈ రక్షణ పరికరాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ జవాన్,బోయినపల్లి119డివిజన్ ఇంచార్జి రాజు,ఎస్ ఎఫ్ ఏ ఎస్ శ్రీనివాస్,సంపత్ ,మల్లేష్,రాజు,నవీన్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రచార కమిటీ చైర్మన్ ను కలిసిన జ్యోతి భీమ్ భరత్



**చేవెళ్ల జూలై 31(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహిళా కాంగ్రెస్ కమిటీలు వేసి మహిళా కమిటీలను బలోపేతం చేయాలని సూచించారన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహ వర్ధంతి

**పేదల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిది**

**సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంజె వినోద్**



**యాచారం, జులై 31 (ప్రజాజ్యోతి):** రాజకీయంగాను సామాజికంగాను ఆర్థికంగానూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మాజీ ఎమ్మెల్యే దివంగత మస్కు నరసింహ ఎంతగానో కృషి చేశారని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంజె వినోద్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహ ఐదవ వర్ధంతి సందర్భంగా చింతుళ్ళలో సిపిఎం నాయకులు నరసింహ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నరసింహ పార్టీ అభ్యున్నతి కోసం ఎమ్మెల్యేగా అభివృద్ధి కోసం పాటుపడిన తీరును కొనియాడుతూ వినోద్ మాట్లాడారు. పేద ప్రజలకు మేలు జరగాలన్న సంకల్పంతో పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, భూ పట్టాల పంపిణీ ఇలా అన్నింటిలోను బడుగు బలహీన వర్గాలు లబ్ధి పొందేలా వారి కోసం చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. పార్టీ మరింత అభ్యున్నతి కోసం ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిని కోరి అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చిన ఘనత నరసింహాదే అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా అంకితం కావాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ భూముల్లోకి అడుగు పెట్టనివ్వం

**కరాకండిగా తెగేసి చెప్పిన ఫార్మా భూ బాధిత రైతులు**

**పోలీసుల మోహరింపుతో సర్వేకు వచ్చిన అధికారులు**

**అధికారుల్ని అడ్డుకున్న ఫార్మా భూ బాధిత రైతులు**

**ఆర్డిఓ, ఏసీపి కోర్టును ధిక్కరిస్తున్నారన్న రైతులు**

**స్టే ఆర్డర్ ఉన్న భూముల్లో సర్వే ఎలా చేస్తారన్న రైతులు**

**రైతులకు అధికారులకు మధ్య ఉద్రిక్తత తీవ్ర వాగ్వాదం**





**యాచారం, జులై 31 (ప్రజాజ్యోతి):** దాదాపు 200 మంది పోలీసుల పహారా నడుమ మేడిపల్లిలో ఫార్మాసిటీ భూ సేకరణ సర్వే కోసం వచ్చిన ఆర్డీవో అనంతరెడ్డిని, ఏసీపి కేవీపీ రాజును, ఇతర రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని ఫార్మా భూ బాధిత రైతులు అడ్డుకున్నారు. సర్వే కోసం రావడంతో అధికారులు రైతుల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మసిటీని రద్దుచేసి భూములు తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారని సర్వే కోసం వచ్చిన అధికారుల్ని అడ్డగించి ఆందోళన చేశారు. అధికారులకు రైతులకు జరిగిన వాగ్వాదం అనంతరం ఆర్డిఓ అనంతరెడ్డికి వినతి అందజేశారు. వినతి మేరకు స్టేలో ఉన్న భూములలో సర్వే చేయబోమని హామీ ఇచ్చారు. భూములు ఇవ్వని రైతులు అధికారుల్ని తమ పొలాల్లోకి రానిచ్చేది లేదంటూ కరాకండిగా చెప్పారు. అనంతరం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్ ఇతర రైతులు మాట్లాడారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఏ భూములను కూడా సేకరించవద్దని కోర్టు స్టే ఇచ్చిందని స్టే ఆర్డర్ ఇంకను వర్తిస్తుందని అన్నారు. గ్రామంలో అసైన్మెంట్, పట్టా భూముల్ని ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేయడానికే వచ్చారన్నారు. రైతులు ఇంతగా గగ్గోలు పెడుతున్నా రైతుల ప్రయోజనాలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. హైకోర్టు ఆర్డర్ ఉన్న భూములన్నీ వదిలేయాలని అన్నారు. గత ఏప్రిల్ లో ఇదే తరహాలో భూములకు కంచె వేయడం కోర్టు ధిక్కరణ అని చెప్పినా పట్టించుకోకుండా ఫెన్సింగ్ వేశారని అన్నారు. స్టే ఆర్డర్ ను దిక్కరించారని ఎగువనున్న కోర్టును ఆశ్రయించడంతో అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. మరలా కోర్టు ఆదేశాలని ధిక్కరిస్తూ, భూముల్లో ప్లాట్లు చేసేందుకు వచ్చారనీ ఇది చట్ట వ్యతిరేకమన్నారు. కోర్టు నుంచి స్టే ఉండగా అధికారులు భూమి ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 లో ఇదే స్టే ఆర్డర్ తో మేడిపల్లిలో గత ప్రభుత్వంలో పనులు చేస్తుండగా, అప్పటి కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి వెళ్లి కోర్టు ఆర్డర్ కాపీ చూపించి పనులు నిలిపి వేయించారని అన్నారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో అధికారులు కోర్టును ధిక్కరిస్తూ చట్ట వ్యతిరేకంగా పనులు కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల్ని అడ్డుకున్న వారిలో పలువురు రైతులు ఉన్నారు.

# ఎంబీబీఎస్ డాక్టర్లుగా చలామణి అవుతున్న నకిలీలపై కేసు నమోదు

**అబ్దుల్లాపూర్ మెట్టు జులై 31 (ప్రజా జ్యోతి)** తమను తాము ఎంబీబీఎస్ డాక్టర్లుగా ప్రకటించుకొని చట్ట విరుద్ధంగా సాధారణ ప్రజలకు వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతూ పేదల రక్తాన్ని పీల్చి వేల రూపాయలు వైద్యం పేరుతో వసూలు చేస్తున్న నకిలీ ఎంబీబీఎస్ డాక్టర్లపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదయ్యాయి. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ నుండి కుంట్లూరు రోడ్డులో ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలను తాము ఎంబిబిఎస్ డాక్టర్లుగా నమ్మించి హల్లోపతి వైద్యం అభ్యసిస్తూ అల్లోపతి మందులు సూచిస్తున్నట్లు సమాచారం అందడంతో తెలంగాణ మెడికల్ కమిటీ బృందం గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టగా ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే రోడ్డులో విజయనగర్ కాలనీ కమాన్ ప్రక్కన శ్రీ బాలాజీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో నిర్వాహకులు కొంపల్లి రాంబాబు, శ్రీ విజయ బ్రహ్మేంద్ర ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పేరుతో మదర్ డైరీ సమీపంలో నిర్వాహకులు శ్రీ విశ్వనాధుల రాఘవాచారి, శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, హనుమాన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాప కులు శ్రీ వనం వినోద్ కుమార్ అనే వ్యక్తులు అర్హత కలిగిన వైద్యులు కాదని, అయిన ప్పటికీ వారు చట్ట విరుద్ధంగా అనధికారి కంగా అల్లోపతి మందులు సూచించడం, ఇంజక్షన్లు ఇవ్వడం తో పాటుగా రోగులకు చికిత్సలు అందిస్తున్నారు, రోగులకు చికిత్స అందించేందుకు నిబంధనలకు విరుద్ధంగా బహుళ పడకలను ఏర్పాటు చేసి రోగులకు ఇంజక్షన్లు, ఐ వి




ఫ్లూయిడ్స్ ఇస్తున్నారు, ఎంబీబీఎస్ అర్హత లేకుండా అక్రమ క్లినిక్ నడపడం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ( ఎంబిబిఎస్ ఉస్మానియా) ఎల్.ఎల్.బి, ఎల్ ఎల్ ఎం, ( ఓయూ ) హయత్ నగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు. నకిలీ డాక్టర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలను నేరుగా కలుసుకోవడానికి

# జనహిత పాదయాత్ర

### టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్



**పరిగి, జూలై 31 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జనహిత పాదయాత్ర మొదటిరోజు పరిగి నియోజకవర్గంలో పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి మండలం రంగాపూర్ గేట్ నుండి పరిగి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చౌరస్తా (కోడంగల్ చౌరస్తా)వరకు అశేష జన సమూహం మధ్య 10 కి.మీసాగింది. ప్రజలు అడుగడుగునా పాదయాత్రకి బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ జనహిత పాదయాత్రతో పూర్తిగా ప్రజల్లోకి వెళ్లాలని,ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల ద్వారా తెలుసుకోవాలని ఈ జనహిత పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు.ప్రతి ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర ఉంటుందని జనహిత పాదయాత్రలో భాగంగా మొదటి రోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగి నియోజక వర్గం నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, రేవంత్ రెడ్డి చేసిన యాత్రలు, దీక్షలాంటి పోరాట స్ఫూర్తితో ఈరోజు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజలలో మమేకమై ఉంటుందని తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలతో కలిసి ఉంటుందని తెలిపారు .బీసీలకు స్థానికసంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇచ్చిన హామీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతోనే బిజెపి ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా ఆగస్టు 5.6.7 తేదీలలో తెలంగాణ సీఎం సహా మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి "ఛలో ఢిల్లీ" కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, కొండ మంత్రి కొండా సురేఖ, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్,మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి



### శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 31 (ప్రజా జ్యోతి)** ఒక దేశమైన,ప్రాంతమైన, రాష్ట్రమైన, సమాజమైన అభివృద్ధి పథంలో పయనించాలంటే బలమైన నాయకత్వం ముఖ్యమని, అందుకు అనుగుణంగా శ్రీ చైతన్య పాఠశాలలో తమ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తున్నామని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల మహేశ్వరం బ్రాంచ్ లో విద్యార్థుల విభాగంలో వివిధ విభాగాలలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆర్ఐ.రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్ గౌడ్, జోనల్ పి ఈ టి అమీన్ బాబు లతో పాల్గొని ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థుల కోసం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థుల చేత ప్రమాణస్వీకారం చేయించి వారికి బ్యాడ్జీలు అందజేశారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్ లతో పాటుగా క్రీడా సాంస్కృతిక ప్రతినిధులుగా గెలుపొందిన విద్యార్థులకు బాధ్యతలను అప్పగిస్తూ వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి తమ బాధ్యతలకు పూర్తి న్యాయం చేయాలన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విద్యార్థి దశ నుండి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి తాము అహర్నిశలు కృషి చేస్తామన్నారు. మంచి నాయకత్వ లక్షణాలతో భవిష్యత్తులో సమాజానికి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చే భావి భారత పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బ్రాంచ్ ప్రిన్సిపాల్ సోమేశ్వరి మేడం,డీన్ రమేష్, మహేశ్వరం బ్రాంచ్ ఏవో ప్రమోద్, పీఈటి. యాదగిరి, ప్రైమరీ ఇన్చార్జ్ ప్రియాంక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ నాగ పోసి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## బాదావత్ శ్రీనివాస్ మెగావత్ రవి నాయక్‌లను అరెస్టు చేసిన పహాడీషరీఫ్ పోలీసులు



### యావత్ తెలంగాణ లంబాడి వర్గాన్ని అవమానించడమేనా

**మహేశ్వరం, జులై 31,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో 10 శాతం జనాభా కలిగిన లంబాడి సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించకపోవడం, యావత్ తెలంగాణ లంబాడా వర్గాన్ని అవమానించడమే అని తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన గిరిజన నాయకులు బాదావత్ శ్రీనివాస్ మరియు మెగావత్ రవి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పహాడీషరీఫ్ పోలీసులకు గాంధీభవన్ ముట్టడికి వారు బయలుదేరిన విషయం తెలిసి గురువారం ఉదయం వారిని హౌస్ అరెస్ట్ చేసి పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ని అరెస్టులు చేసినా మా ఉద్యమం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగదు అన్నారు. రాబోయే రోజుల్లో లంబాడా వర్గ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి, కాంగ్రెస్పార్టీని బహిష్కరించే విధంగా గ్రామస్థాయిలో లంబాడా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాన్ని అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చేపడతామని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రావకుండా గ్రామస్థాయిలో నిరోధిస్తామని హెచ్చరించారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### పదవి విరమణ పొందిన వరయూరి రవీందర్ ను సన్మానించిన ఎమ్మెల్యే

**చేవెళ్ల జూలై 31(ప్రజా జ్యోతి):** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. పంచాయతీరాజ్





శాఖలో 35 ఏళ్లు సేవలందించిన ఎంపీడీవో కార్యాలయ సూపరెంట్ వరయూరి రవీందర్ ఉద్యోగ పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హిమబిందు ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఈశ్వరి బ్యాంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పాల్గొని రవీందర్ దంపతులను పూలమాలతో శాలువాతో సన్మానించి పదవి విరమణ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు.ప్రతి ఉద్యోగి ప్రజలు మెచ్చేల సేవలందించాలన్నారు. 35 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో సేవలు అందించడం గొప్ప విషయమని అలాంటి



వారి నుంచి ప్రతి ఉద్యోగి స్ఫూర్తి పొందాలి అన్నారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు అంకితభావంతో సేవ చేస్తే మంచి పేరు సాధిస్తారని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పాటి దామోదర్ రెడ్డి, మొయినాబాద్ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, ఎంఈఓ పురం దాస్, ఎంపీడీవో సత్తయ్య, మండల అభివృద్ధి శాఖ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

### 100 రోజుల ప్రణాళికలో భాగంగా నార్సింగి మున్సిపల్ సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్

### గెలుపొందిన క్రికెట్ టీంలకు ట్రోఫీ అందజేసిన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 31 (ప్రజా జ్యోతి)** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 100 రోజుల ప్రణాళికలు భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న అన్ని విభాగాల సిబ్బందికి గురువారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని వట్టి నాగులపల్లి లోని అర్బన్ క్రికెట్ ప్లేగ్రౌండ్





లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మున్సిపల్ సిబ్బంది నాలుగు టీంలుగా డివైడ్ చేసిక్రికెట్ పోటీలను కొనసాగించారు. ఈ పోటీలలో నాలుగు టీమ్లకు గాను రెండు టీంలు మేనేజర్ నాగేంద్రబాబు టీం మరియు డిఈ నరేష్ కుమార్ టీం ఫైనల్ కురాగా చివరగా మేనేజర్ నాగేంద్రబాబు యొక్క టీం విజయం సాధించింది. డిఈ నరేష్ టీం రన్నర్ గా విజయం సాధించింది. గెలుపొందిన టీములకు నార్సింగి మున్సిపల్ కమిషనర్



కృష్ణమోహన్ రెడ్డి షీల్డ్ లను బహుకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది రోజు విధులలో ఎంతో బిజీగా ఉండి విధులు నిర్వహిస్తారని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ పెట్టి క్రికెట్ ఆడించడం వల్ల వారు మరింత ఉల్లాసంగా పనిచేయగలుగుతారన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని అన్నారు.

# హయత్ నగర్‌లో వీర శైవాగమ గురుకులం ట్రస్ట్ ఘనంగా ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు జులై 31 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ లోని శ్రీ చక్ర సహిత మహామయి రాజరాజేశ్వరి ఆలయం ప్రాంగణంలో గురువారం వీరశైవాగమ గురుకులం ట్రస్ట్ ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వీర శైవాగమ గురుకులం ట్రస్ట్ గౌరవాధ్యక్షులు జివిఎం విశ్వేశ్వరయ్య, ఆలయ కమిటీ చైర్మన్ వైఎం ఆగమయ్య లతో కలసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వీర శైవాగమ విద్యార్థుల కోసం గురుకులం ట్రస్టు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం వీర శైవాగమ గురుకులం ట్రస్ట్ గౌరవాధ్యక్షులు జివిఎం విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ వీరశైవులు అంటే జంగమయ్యలు అని అర్థమని, సాక్షాత్తు శివయ్య స్వరూపం జంగమయ్య అని,వేదం నేర్చుకోవడానికి గురుకులం ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఐదు మంది విద్యార్థులతో వేద పాఠశాలను ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ద్వారా విద్యార్థులందరికీ కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. శ్రీశైల దేవస్థానం వేద పాఠశాల గురువర్యులు చంద్రశేఖర శివా చారి అనుగ్రహంతో ఈ వేద పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అధ్యక్షులు అధ్యక్షులు జివిఎం విశ్వేశ్వరయ్య, కోశాధికారి ఉమాశంకర్, కార్యదర్శి ఎస్ఎం మహేష్, సెక్రటరీ సిద్దేశ్వర్, అధ్యక్షులు నీలకంఠయ్య, ఉపాధ్యక్షుల సమక్షంలో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**

**మహేశ్వరం కలెక్టరేట్, జులై 31,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రత్యేక బృందాన్ని నియమించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారిని ఆదేశించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలు, హాస్టల్స్, వసతి గృహాలలో మౌలిక వసతులు, వ్యవసాయం, పారిశుద్ధ్యం, వన మహోత్సవంపై జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థలం ఉండి ఇండ్లు లేని అర్హులైన వారందరికి సాంక్షన్స్ ఇవ్వాలని, గతంలో రుణాలు తీసుకుని, ప్రస్తుతం అర్హులుగా ఉన్న వారికి అవగాహన కల్పించాలని, పీఎం ఆవాస్ యోజన రూరల్, అర్బన్లో ఎల్1 కింద అర్హులైన వారందరిని వెంటనే నమోదు చేయాలని, ముఖ్యంగా ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అదే విధంగా వర్షాకాలం నేపథ్యంలో ఆయా మండల కేంద్రాలలోని గోదాములలో అవసరమైన యూరియా ఎరువులు వంద శాతం అందుబాటులో నిల్వ ఉండేలా చూసుకోవాలని, ఎక్కడ కూడా కొరత లేకుండా, రైతులు రోడ్లపైకి వచ్చే పరిస్థితి రావొద్దని ఆయన వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి సమస్య వచ్చినా సహించేది లేదని, ఏదైనా సమస్య వస్తే సంబంధిత శాఖ అధికారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాణ్యమైన ఆహారం, త్రాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు చూడాలని, త్రాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని అందుకు సంబందించి నిధులు కూడా విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.






సంక్షేమ హాస్టళ్లలో కూరగాయలు నిల్వ చేయకుండా రెండ్రోజులకు ఒకసారి తెచ్చుకోవాలని వంట గదిని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆయా ఎంఈఓలు పర్యవేక్షించాలన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, పల్లె ప్రకృతి వనాలలో వంద శాతం మొక్కలు నాటాలని, వర్షాలు కురుస్తున్నందున ఆ మొక్కలు పెరిగే అవకాశం ఉందని, సరైన సమయంలో మొక్కలు నాటాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్డీ సంగీత, డీఆర్డీఏ పీడీ శ్రీలత, పీడీ హౌసింగ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ కు ఘన స్వాగతం

**చిలుకూరు బాలాజీని దర్శించుకున్న మీనాక్షి నటరాజన్, మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**ఇన్చార్జి నటరాజన్ కు హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద స్వాగతం పలికిన ఎమ్మెల్యే యాదయ్య**

**భారీ గజమాలతో చేవెళ్లలో స్వాగతం పలికిన ఇన్చార్జి భీమ్ భరత్**

**చేవెళ్ల జూలై 31(ప్రజా జ్యోతి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు వికారాబాద్ జిల్లా పరిధిలో నిర్వహించే ప్రజల వద్దకే జనహిత పాదయాత్రలో పాల్గొనేందుకు చేవెళ్ల మీదుగా వెళుతున్న క్రమంలో హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రంధాలయ చైర్మన్ ఎలిగంటి మధుసూదన్ రెడ్డి స్థానిక నేతలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి చిలుకూరు బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. చేవెళ్లలో షాబాద్ చౌరస్తా వద్ద మీనాక్షి నటరాజన్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్







ఐఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్లా నర్సింహారెడ్డికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన చౌరస్తాల వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, విగ్రహాలకు పూలమాల వేశారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ, ఇంద్ర రెడ్డి విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి జనహిత పాదయాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, షాబాద్ దర్శన్, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, సాయినాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, లక్ష్మణ్ గౌడ్, నరేందర్ గౌడ్, రామ్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, గోపాల్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సమస్యను పరిష్కరించాలి

**సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం**



**యాచారం, జులై 31 (ప్రజాజ్యోతి):** గ్రామంలో నెలకొన్న మిషన్ భగీరథ నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం అన్నారు. మండల పరిధిలోని చింతపట్లలో ఆ గ్రామ సిపిఎం కమిటీ కార్యదర్శి సిహెచ్ సత్యం ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలో పర్యటించి పలు వార్డుల్లో నెలకొన్న నీటి సమస్యను పరిశీలించారు. 2, 4, 5, 6, 7, 8 వార్డుల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్య తీవ్రంగా ఉండడంతో ఆ వార్డులోని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడడం తప్పడం లేదన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరా చేయాలన్న నిబంధనలను అధికారులు పాటించడం లేదని అన్నారు. నీటి సరఫరాకు ఇబ్బందిగా ఉన్న పైపులైన్లను వెంటనే మరమ్మతులు చేపట్టామన్నారు. సంబంధిత అధికారులు ఆయా వార్డుల్లో పర్యటించి నీటి సమస్య తీవ్రతను గుర్తించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే ఖాళీ బిందెల ప్రదర్శనతో ప్రజలతో ఆందోళనకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు ఎం రమేష్, జి ప్రభాకర్ తదితరులు ఉన్నారు